క్లుప్తంగా

హెచ్ఐవీ బాధితులకు పౌష్టికాహారం

చీరాల అర్బన్: చీరాల్లోని మహిళా మండలి టీఐ ప్రాజెక్టులో శుక్రవారం హెచ్ఐవీతో బాధితులకు పౌష్టికాహారాన్ని మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. హెచ్ఐవీ ఉన్నవారు ప్రతి రోజూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.శ్రీనివాసరెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ కె.వెంకటరావు, ఓఆర్‌డబ్ల్యూఎస్ జ్యోతి, దానమ్మ, సంధ్యారాణి, దివ్యభాను, శిరీషరాణి, శ్రీగీత, ఏఓ లలిత, ఏఎన్ఎం సియోనుకుమారి, నాగేంద్రమ్మ, జయమ్మ, చిన్ని పార్వతి, సుధారాణి, చాందిని పాల్గొన్నారు.

వృద్ధులకు చేయూత

వేటపాలెం: దేశాయిపేట పంచాయతీ నీలకంఠాపురంలో గల అనాథ శరణాలయం 30వ వ్యవస్థాపక దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా చీరాల ఆర్డీఓ టి. చంద్రశేఖర్ నాయుడు హాజరై మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్‌కు ఉన్న చట్టాలను వివరించారు. ఆశ్రమ శాశ్వత కన్వీనర్ సత్రం మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఎటువంటి రుసుం లేకుండా అన్ని సౌకర్యాలతో 35 మంది వృద్ధులను వారి అంతిమ దశవరకు పోషిస్తున్నామన్నారు. ప్రతి నెలా పేద గర్భిణులు 25 మందికి పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. షుగర్, వ్యాధి గ్రస్తులకు 140 మందికి ప్రతి నెలా ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా నెలకు సరిపడా మందులు ఇస్తామన్నారు. పారిశుద్ధ్య కార్మికులు 50 మందికి నిత్యావసర వస్తువులు ప్రతి ఏడాది పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విశ్రాంత ఎస్ఈ జె. బాలసుబ్రహ్మణ్యం, గుత్తి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.


15 నుంచి గాలికుంటు నివారణ టీకాలు



మాట్లాడుతున్న ఏడీ బ్రహ్మయ్య

అద్దంకి: పశువుల్లో కలిగే గాలికుంటు టీకాలకు ఈ నెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఏడీ బ్రహ్మయ్య అన్నారు. స్థానిక పశు వైద్యశాలలో ఆయన శుక్రవారం అద్దంకి, కొరిశపాడు మండలాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ బ్లాంకెట్ సర్వే, ఏఐ జత చేయడం, శాంపిల్ సర్వే గురించి వివరించారు. రెండు మండలాల ఏహెచ్‌లు పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని



అద్దంకి: విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం భాద్రపద మాసం ధనిష్ఠ నక్షత్రం చతుర్థశి శని వారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ తిమ్మనాయుడు శుక్రవారం తెలిపారు. క్షేత్రప్రాధాన్యం ఉన్న శనివారం ఆంజనేయ స్వామికి ఇష్టమైన ఆకు పూజ చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని చెప్పారు. ఉదయం బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సువర్చలా సహిత దక్షిణాభిముఖ ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

అద్దంకి రూరల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర అంగన్‌వాడీ వర్కర్లు అండ్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పి. రేఖ ఎలిజిబెత్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో మాట్లాడారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ ముజుదార్, నాయకులు పాల్గొన్నారు.

డీజే దెబ్బకు హడల్



డీజే ఏర్పాటు చేసిన భారీ వాహనం



చిన్నపాటి డీజే వాహనం

- విపరీతమైన మోతతో అదురుతున్న గుండెలు.
- పగులుతున్న కర్ణభేరీలు
- వినాయక చవితి నిమజ్జనాల్లో మితిమీరిన శబ్ద కాలుష్యం
- నేటి నుంచి ఊపందుకోనున్న నిమజ్జనాల హోరు
- పోలీసుల హెచ్చరికలు ఖాతరు చేయని నిర్వాహకులు
- నియోజకవర్గంలో వినాయక మండపాలు మొత్తం 495
- నిమజ్జనం చేసినవి 250
- నిమజ్జనం చేయాల్సిన విగ్రహాలు 245

అద్దంకి: ప్రశాంత వాతావరణం పంచాల్సిన ఆధ్యాత్మికత.. భక్తులతో పాటు ప్రజల్లో అసహనం పెంచుతోంది. ప్రఖ్యాతి చెందిన వినాయక నిమజ్జన ఘట్టాల్లో డీజే మోత మోగుతోంది. గుండె జబ్బులున్నవారు, వృద్ధులు, పిల్లలు ఈ ధ్వనులు భరించలేకపోతున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 495 వరకు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. పందిళ్లు వేసి తొమ్మిది రోజుల పాటు పూజలు, అన్నదానాలు చేయడం అందరికీ ఆనందం పంచుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంత వరకూ బాగానే ఉన్నా నిమజ్జనాల సందర్భంగా భారీ వాహనాలపైన డీజే బాక్సులు పెట్టడం పరిపాటిగా మారింది. వీటి నుంచి వస్తున్న మోతల దెబ్బకు ఆరోగ్యంగా ఉన్నవారి గుండెలు కూడా అదురుతున్నాయి. ఇక చెవుల్లో నుంచి రక్తం కారడమే తరువాయిగా మారింది. దీంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. హార్ట్ పేషెంట్లు, గర్భిణులకు తీవ్ర ప్రభావం తప్పదు. చెవి సమస్యలతో పాటు ఒత్తిడి పెరుగుతుందని.. వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

నిబంధనలు ఇలా..

రాత్రి 10 గంటల నుంచి తెల్లవారు ఆరు గంటల వరకు భారీ ఊరేగింపులు పూర్తిగా నిషేధం. శబ్ద కాలుష్యంపై రూపొందించిన మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలని 2015లో నేషన్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించినా దాన్ని ఎవరూ ఖాతరు చేయడం లేదు. వేడుకల్లో భాగంగా వినిపించే సంగీతం వీనుల విందుగా ఉంటే నిర్వాహకులకు ఇటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటోంది. శ్రుతి మించితే అనర్థాలకు దారితీస్తుంది. ఈ ఒక్కరోజే కదా అనుకుంటే, అటు నిర్వాహకులకు, ఇటు విన్న ప్రజలకు ఇబ్బందులు తప్పవు.

ఏ ప్రాంతాల్లో నిషిద్ధం..?

చెవి 60 డెసిబుల్స్ వరకు తట్టుకోలగలదు. అంతకు మించితే అంటే 85 డెసిబుల్స్ దాటితే ప్రమాదకరంగా మారుతుంది. పగటి వేళల్లో నివాస ప్రాంతాల్లో 55 డెసిబుల్స్, వాణిజ్య ప్రాంతాల్లో 65 డెసిబుల్స్ వరకే పోలీసులు అనుమతిస్తారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం6 గంటల వరకు డీజేలు, లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదు. ఆసుపత్రులు, విద్యాలయాలు, న్యాయాలయాలు, ప్రార్థనా మందిరాలు ఉన్న ప్రాంతాల్లో డీజేల వినియోగానికి అనుమతి లేదు. డీజేలు పెట్టేవారు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. అనుమతి లేకుండా డీజేలు వినియోగిస్తే శబ్ద కాలుష్యాన్ని అధిగమిస్తే ఆ లౌడ్ స్పీకర్లను, డీజేలను జప్తు చేసే అధికారం ఉంటుంది.

అనుమతి లేకుంటే జప్తు చేస్తాం

పందిళ్ల నిర్వాహకులకు ముందుగానే డీజేల విషయంలో నియమ నిబంధనలు గురించి అవగాహన కల్పించాం. దాని కోసం చట్టం ఉంది. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఆ పరికరాలను స్వాధీనం చేసుకుంటాం. నిర్వాహకులపై చర్యలు తప్పవు. డీజే సౌండ్ అధికం కావడం వలన ఎన్నో అనర్థాలున్నాయి.

– సీఐ సుబ్బరాజు

గృహ నిర్మాణానికి చేయూత



భూమిపూజ చేస్తున్న మండల కన్వీనర్ వేణుబాబు

యద్దనపూడి: మండలంలోని యనమదల గ్రామంలోని పాస్టర్ కె. ప్రసాద్ నూతన గృహ నిర్మాణానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రావూరి వేణుబాబు రూ.50 వేలు నగదు అందజేశారు. గత నెలలో యనమదల గ్రామంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో గ్రామంలోని కాలనీ వాసులు పాస్టర్ గృహనిర్మాణానికి చేయూత నందించాలని కోరారు. ఈ నేపథ్యంలో సానుకూలంగా స్పందించిన వేణుబాబు నిర్మాణానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు ముప్పవల రాంబాబు, నల్లపునేని లక్ష్మయ్య, వేణు, షేక్ బుడే ఆధ్వర్యంలో నిర్మాణానికి రూ.50 వేలు నగదును అందజేయటంతో ఇంటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మండల కన్వీనర్ వేణుబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.. కార్యక్రమంలో రాయి రాంబాబు, కొమ్మాలపాటి ప్రసాద్, ఎస్. నటరాజు, దానియేలు, ఆదామ్, అనీల్, కోటయ్య, కోటేశ్వరావు, ఏలియా తదితరులున్నారు.

పాలకవర్గ ప్రమాణ స్వీకారం



మల్లేశ్వరస్వామివారి నూతన పాలకవర్గసభ్యులతో దేవాదాయ శాఖాధికారులు

కారంచేడు: వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంను శుక్రవారం నిర్వహించారు. మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలో కొలువైన మల్లేశ్వరస్వామి వారి ఆలయ పాలకవర్గ సభ్యులతో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వేణుగోపాలరావు ప్రమాణ స్వీకారం చేయించారు. దేవస్థాన కమిటీ చైర్మన్‌గా దగ్గుబాటి చౌదరి, పాలకవర్గ సభ్యులుగా పోతిని రత్నాంబ, వెంపరాల కోటేశ్వరమ్మ, నల్లగొర్ల శ్రీదేవి, మిరయాల తిరుపతమ్మ, ముప్పవల విశ్వనాథం, శేషాచల కిరణ్, కోడూరి పిచ్చియ్య, ఊసవర్తి రామాంజనేయలు ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఆలయ అర్చకులు కారంచేటి వీరాంజనేయశర్మ ప్రత్యేక పూజలు చేయించారు. మాజీ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరరావు అభినందించారు. కార్యక్రమంలో చీరాల, కారంచేడు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారులు పోతిని శ్రీనివాసరావు, శిరీష, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు విజ్ఞాన జ్యోతులు



చీరాల: బత్తుల సర్వీస్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు నిర్వహించిన సత్కారం



వైపీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అధ్యాపకుడిని సత్కరిస్తున్న అధ్యాపకులు

చీరాల అర్బన్: సమాజంలోని అజ్ఞానాన్ని నిర్మూలించి ప్రజలను చైతన్యవంతుల్ని చేసే విజ్ఞాన జ్యోతులు ఉపాధ్యాయులని చీరాల డీఎస్పీ మహమ్మద్ మొయిన్ పేర్కొన్నారు. శుక్రవారం బత్తుల సర్వీస్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక వైపీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో జరిగిన గురుపూజోత్సవంలో ప్రసంగించారు. ట్రస్టు అధ్యక్షుడు బత్తుల బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు. మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు సన్మాన గ్రహీతలను ప్రత్యేకంగా అభినందించారు. రిటైర్డు డీఆర్ఓ నూర్‌బాషా కాశీం, రిటైర్డు ప్రిన్సిపాల్ జంపాల గంగాధరరావు, రిటైర్డు లెక్చరర్ గోరంట్ల శాంతారాం, వడలి రాధాకృష్ణ, యల్లమందారెడ్డి, హరిహరరావు పాల్గొన్నారు.

వైపీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో...

స్థానిక వైపీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ ఎస్.మురళి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా 2003 సంవత్సరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన డాక్టర్ పి.శివాంజనేయ ప్రసాద్‌ను సన్మానించారు.

ఇంకొల్లు(చినగంజాం): ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శంగా నిలిచిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ ఆదర్శం అని ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం పిడవర్తి పేరిరెడ్డి అన్నారు. ప్రధానోపాధ్యాయుడు పిడవర్తి పేరిరెడ్డి.. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



బల్లికురవ: రంగనాయకులు మాస్టారును సత్కరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల యూటీఎఫ్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డిని సన్మానించారు. ప్రసాద్‌బాబు, పి.హరిబాబు, బొనిగల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చీరాల రూరల్: విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు చేర్చేవారే నిజమైన గురువులని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హైస్కూలు క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న 12 మందిని సత్కరించారు పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ల గురుప్రసాద్, డాక్టర్ ఐ. బాబురావు, నారాయణమూర్తి, వి. మురళీకృష్ణ, డీవీ సురేష్, జి. రమేష్, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

బల్లికురవ: రాష్ట్ర పూలే టీచర్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఏ. శ్రీనివాసరావు శుక్రవారం చిన అంబడిపూడి ప్రాథమిక పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మర్తూరు ఎంఈవో వస్తం నాయక్, విశ్రాంత ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు రంగనాయకులు ప్రసంగించారు. గుంటుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. ఏడుకొండలు, భాస్కరరావు, పెద్దాబ్బాయి, చింతల రామకృష్ణ, పి. కోటిస్వామి, తన్నీరు రామకృష్ణ పాల్గొన్నారు.



ఇంకొల్లు: రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



చీరాల: ఉపాధ్యాయులను సత్కారం అందిస్తున్న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు



కారంచేడులో యూరియా, డీఏపీలను పరిశీలిస్తున్న ఎస్ఐ ఖాదర్‌బాషా

కారంచేడు: యజమానులు ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా అన్నారు. శుక్రవారం మండలంలోని కారంచేడు, కుంకలమర్రు గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఆయన తన సిబ్బందితో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాల యజమానులు, సిబ్బందితో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు వారి సాగు చేసే పంటల ఆదారంగా అవసరమైన అన్ని రకాల ఎరువులు డీఏపీ, యూరియా వంటివి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

చీరాల టౌన్: గ్రామంలో సీజనల్ వ్యాధులకు గురికాకుండా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేస్తున్నామని ప్రజలంతా వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈపూరుపాలెం పంచాయతీ సెక్రటరీ మురళీబాపూజీ సూచించారు. శుక్రవారం గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని గాంధీ పార్కు సెంటర్, సావరపాలెం, 40 ఇండ్లకాలనీ, పద్మనాభునిపేట, సీతారాంపేట, ఇందిరానగర్ కాలనీ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. వార్డుల్లో పేరుకుని ఉన్న చెత్తకుప్పలను, చిల్లచెట్లను తొలగించి బ్లీచింగ్ చల్లించారు. పంచాయతీ సెక్రటరీ మాట్లాడుతూ గ్రామంలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి పంపిణీ చేసిన డస్ట్ బిన్లను వినియోగించుకుని తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరుగా నిల్వచేసి పారిశుద్ధ్య కార్మికులకు చెత్త బుట్టలను అందించాలన్నారు.

ముగిసిన సువార్త ఉజ్జీవ సభలు

చీరాల రూరల్: కల్వరి స్వస్థత ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మూడు రోజులుగా స్థానిక సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చి గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న సువార్త ఉజ్జీవ సభలు గురువారం రాత్రితో ముగిశాయి. గుంటూరుకు చెందిన అంతర్జాతీయ సువార్తికులు సహోదరులు దీవెనయ్య వాక్య సందేశం అందించారు. విశ్వాసులతో మైదానం కిక్కిరిసి పోయింది. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

స్వామిత్వ సర్వే పూర్తి చేయాలి



స్వామిత్వ సర్వే నిర్వహిస్తున్న అధికారులు

ఇంకొల్లు(చినగంజాం): స్వామిత్వ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ ఏవీఎస్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని దుద్దుకూరు గ్రామంలో నిర్వహిస్తున్న స్వామిత్వ సర్వేను ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయన సర్వే నిర్వహిస్తున్న ప్రాంతానికి వెళ్ళి సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. దుద్దుకూరు గ్రామంలో స్వామిత్వ సర్వేకు సంబంధించి 50 శాతం పూర్తయ్యాయని 50 శాతం ఇంకా పూర్తి చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్‌లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ

వేటపాలెం: ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం జన్మదినాన్ని పురస్కరించు కొని మిలాద్-ఉన్-నబీ పండుగను ముస్లింలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పలు వీధుల్లో జెండాలతో ఊరేగింపులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముబారక్ మస్జిద్ ఇమామ్ మౌలానా అల్లాఉద్దీన్ రజ్వీ మాట్లాడుతూ విశ్వ గురువు, మహా ప్రవక్త హజరత్ మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివసల్లం వారి జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త విశిష్టతను, మానవ జీవన గమనంలో ప్రతి అడుగును సంస్కరించిన మహనీయులని, శాంతి స్థాపన వైపు నడిపించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఇతరుల ప్రేమ, శాంతి భావం కలిగి ఉండాలన్నారు. ఆయన జీవన విధానం ప్రపంచానికే ఆదర్శమన్నారు. సమస్త మానవాళికి ఆయన అందించిన ఉపదేశాలు, శాంతి సందేశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో సుభాని మస్కూరి, షఫీ వుల్లా, అన్వర్‌బేగ్, ఫకరహమద్, రహంతుల్లా, రఫీ, మౌలానా బేగ్ మాబుజాని, ముతపల్లి సయ్యద్, జునైద్, హనీఫ్ సాబ్, మాబుజాని, సుభాని పాల్గొన్నారు.



పర్చూరు బొమ్మల సెంటర్‌లో ర్యాలీ చేస్తున్న ముస్లిం సోదరులు



మాట్లాడుతున్న మత పెద్ద

మత సామరస్యాన్ని బోధించిన మహ్మద్ ప్రవక్త

పర్చూరు(చినగంజాం): ప్రపంచానికి మత సామరస్యాన్ని ప్రబోధించిన మహ్మద్ ప్రవక్త అందరికీ స్ఫూర్తి దాయకమని షేక్ కాలేషా అన్నారు. పర్చూరు బొమ్మల సెంటర్‌లో మిలాదుల్ నబీ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మిలాదుల్‌నబి పర్వదినాన్ని 3వ నెలలో ప్రపంచంలోని ముస్లిం సోదరులు అంతా జరుపుకుంటారన్నారు. ప్రపంచ మానవాళికి దయ, కరుణ, శాంతి, ప్రేమ అందరికీ అందించిన మహ్మద్ ప్రవక్త 1500 వ పుట్టిన రోజు జరుపుకుంటున్నామని తెలిపారు. శాంతి దూత ప్రవచనాలు, ధర్మాలు, సిద్ధాంతాలు మానవాళికి స్ఫూర్తి దాయకమన్నారు. అత్తార్ మసీదు ప్రెసిడెంట్ అహ్మద్ బాషా, షేక్ నబీ, మౌలానా, కాలేషా, షేక్ మస్తాన్, షేక్ ఖాజావలి, గౌస్, షేక్ బుల్లా పాల్గొన్నారు.

గణపతికి ఘన నిమజ్జనం



గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

మార్టూరు: మండలంలోని మార్టూరు గ్రామం సంపత్ నగర్ కాలనీకి చెందిన వినాయక విగ్రహాన్ని శుక్రవారం నిమజ్జనానికి తరలించారు. యువకులు రంగులు చల్లుకుంటూ, చిందులు వేస్తూ ఉత్సాహంగా వెళ్లారు.